# వాస్తవం

మంగళవారం
24.02.2026

డెయిలీ. కాక్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


### త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు

# పూర్తిచేస్తాం

**వచ్చే జూన్2వ తేదీలోగా అవాంతరాలు అధిగమించాలి**

**కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** సిద్దిపేట జిల్లా అకన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పనులను త్వరలో పూర్తి చేస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. పనుల పురోగతికి అడ్డుగా ఉన్న చట్టపరమైన అవాంతరాలన్నింటినీ అధిగమిస్తామని వివరించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సోమవారం మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను ఇరిగేషన్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 1.6 లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు పను లు పర్యావరణ అనుమతులతో పాటు న్యాయపరమైన చికులు ఏర్పడటంతో మందగించాయని వివరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా భూసేకరణ నిధుల మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని, జూన్ 2కు ముందే ఆ ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కరీంనగర్, జనగామ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఆర్ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు పాల్గొన్నారు.

# హామీల అమలు ఎక్కడ?

## సీఎం,మంత్రులకు పదవులను కాపాడుకునే తాపత్రయం తప్ప సంక్షేమం పట్టదా?

**ఆరు గ్యారంటీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారు?**

**ఐదేళ్లలో సగభాగం పూర్తయినా.. హామీల్లో 10 శాతం పూర్తిచేయలేదు**

**అధికారం కాపాడుకోవాలనే యావే తప్పఅభివృద్ధి పట్టదా?**

**రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్‌లను చెల్లించకపోవడంతో 61 మంది చనిపోయినా మీలో చలనం లేదా?**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలదీత**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :**

ఆరు గ్యారంటీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో సగభాగం పూర్తయినా ఇచ్చిన హామీల్లో 10 శాతం కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. సీఎంకు, మంత్రులకు అధికారం కాపాడుకోవాలనే యావే తప్ప తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్టదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు సంజయ్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'సీఎం గారూ..! డూప్లికేట్ గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు పంపాలనే శ్రద్ధే తప్ప మీకు ప్రజా సమస్యలు పట్టవా? మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామని చెప్పి రెండున్నరేళ్లు అయ్యింది... ఆ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు? అవ్వాతాతలకు రూ. 4 వేల పింఛను ఎందుకు ఇవ్వడం లేదు? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డును ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? నిరుద్యోగులకు ప్రతినెలా భృతి ఇస్తామని ఇచ్చిన ఎన్నికల హామీ అమలుపై ఎన్నడైనా చర్చించారా? రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్‌లను చెల్లించకపోవడంతో 61 మంది చనిపోయినా మీలో చలనం లేదా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలు, పెండింగ్ బకాయిలు అందక ఇబ్బంది పడుతున్నా మీకు పట్టదా? ఫీజు రీఈంబర్స్‌మెంట్ బకాయిలివ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు, వేలాది యాజమాన్యాలు అల్లాడుతున్న సంగతి మరచిపోయారా? డూప్లికేట్ గాంధీ కుటుంబానికి మూటలు పంపి పదవులు కాపాడుకోవాలనే తాపత్రయమే తప్ప 6 గ్యారంటీల అమలుపై ఎన్నడైనా చర్చించారా?' అని సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.



# మే 11 నుంచి తొలి విడత జనగణన

**జూన్ 9 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయం**

**వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రెండో విడత జనగణన**





**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణనలో భాగంగా రాష్ట్రంలో ఆ ప్రక్రియ నిర్వహణకు కాంగ్రెస్ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తున్నది. అందులో భాగంగా తొలి విడత జనగణనను మే 11న ప్రారంభించి జూన్ 9న పూర్తిచేయాలని నిర్ణయించింది. సోమవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ భేటీలో జనగణనపై మంత్రులు చర్చించారు.ఈ సందర్భంగా జనగణన నిర్వహణకు ప్రభుత్వం చేపట్టనున్న చర్యలను సీఎస్ రామకృష్ణారావు క్యాబినెట్‌కు వివరించారు. జనగణనకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక ఫార్మాట్‌ను పంపిందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉన్నాయని, వాటి ఆధారంగానే జనగణన చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రతి ఇంటికి వెళ్లి జనగణన చేసేందుకు దాదాపు 89 వేల మంది ఎన్యూమరేటర్లు అవసరమవుతారని అంచనా వేశామని, రెండో విడత జనగణను వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా జనగణన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నది. ఈ ప్రక్రియ ద్వారా వచ్చే జనాభా వివరాల ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాలను పునర్విభజించాలని, ఆ తర్వాత దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్టు చర్చ జరుగుతున్నది.

# రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు

**కోతకొచ్చిన పంటలకు తీవ్ర నష్టం**

**బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం**

**నేడు దక్షిణ జిల్లాలకు వర్ష సూచన**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. గంటకు 40 కి.మీ ఈదురుగాలుల వేగంతో వర్షాలు కురువడంతో కోతదశలో ఉన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది.ముఖ్యంగా నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఆదివారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. అల్పపీడన ప్రభావంతో మంగళ, బుధవారాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.చేతికొచ్చిన మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటలతోపాటు కూరగాయ పంటలు దెబ్బతినడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి.. కష్టపడి పండించిన పంటలు కండ్ల ముందే నేల రాలడంతో రైతాంగం లబోదిబోమంటోంది.



### నా పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకూ

# అనుమతి లేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకూ అనుమతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. తన పేరుతో కొంతమంది సంస్థలు ఏర్పాటు చేసిన విషయంపై ఆయన స్పందించారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన'.. పేరుతో కార్యకలాపాలు చేపట్టవద్దని చెప్పారు.తన పేరుతో ఎలాంటి సంస్థలకూ అనుమతి లేదని.. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇలాంటి సంస్థలకు ఎటువంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయాన్ని అందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే ఖచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను ఆపేయాలని.. తనపై అభిమానం ఉన్నవాళ్లు భారత రాష్ట్ర సమితితో కలిసి పని చేయొచ్చని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.


# మెట్రో టేకోవర్

## ● హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు**

**కేంద్ర అనుమతుల కోసం కీలక అడుగు**

**ఇక మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతం**





హైదరాబాద్, ఫిబ్రవరి 23 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది.

# విద్యా రంగానికి కనీసం20%నిధులు కేటాయించాలి

పి డి ఎస్ యుజిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ డిమాండ్

వాస్తవం : చెన్నూర్ ఆర్సి



చెన్నూర్ పట్టణ కేంద్రంలో పి.డి ఎస్. యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పి డి ఎస్ యు.జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తానని ఎన్నికల ముందు మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అంతేకాకుండా కొన్ని సభలలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించి. విద్యను అభివృద్ధి చేస్తానని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్య రంగాన్ని అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడ్జెట్ విద్యా రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం( పిడి.ఎస్.యు) డిమాండ్ చేస్తుంది. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు అవినాష్,సురేష్, రాజు, కవిత, కీర్తన,రమ్య,తదితరులు పాల్గొన్నారు. డిమాండ్స్:విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి. ఎస్టీ. బీసీ. హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలి. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయిమెంట్ విడుదల చేయాలి. పి. సికిందర్ పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు 6304445249

# త్రిశక్తి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ఆలయం ముస్తాబు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాటు జయరాములు, ఆలయ అధ్యక్షులు కదుల్లా ఎల్లేష్, సీనియర్ నాయకులు ఎల్లా వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని అన్నారు. ఉత్సవాలు జరిగే అన్ని రోజులలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగును ఏ కన్నుల పండువగా జరగనున్న ఈ మహా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ దైవ కార్యాని కి,ధన,వస్తు రూపేణా సహకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఏళ్ల వెంకటేశం, కుమార్, కోశాధికారి నరేష్, కార్యవర్గ సభ్యులు రమేష్, కుమార్ కాటు కుమార్, కృష్ణ,మల్లేశం,ముదిరాజ్ సంఘం సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో ప్రజా సమస్యల పరిష్కారం

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

154 దరఖాస్తుల స్వీకరణ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 72, గృహ నిర్మాణ శాఖకు 17, జిల్లా పంచాయతీ అధికారికి 15,డీఆర్ డీఓకు 8, జిల్లా సంక్షేమ శాఖకు 7, ఎండీ సెస్ కు 6, ఎస్డీసీకి 5, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారికి 4 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 2, జిల్లా అటవీశాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖ, పశు సంవర్ధక శాఖ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ,సిరిసిల్ల,ఎంపీడీఓ ఎల్లారెడ్డిపేట,డీఎం ఆర్టీసీ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణిలో అదనపు జిల్లా కలెక్టర్ గడ్డం నగేష్,సిరిసిల్ల,వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు, రాధా బాయి పాల్గొన్నారు.

# న్యూ హరిజోన్స్ విద్యార్థుల ప్రతిభ

వాస్తవం : ముప్కాల్



అపెక్స్ ఎడ్యుకేషనల్ వారు నిర్వహించిన ఒలంపియాడ్ నేషనల్ లెవెల్ కాంపిటేషన్ హైదరాబాద్ లో ముప్కాల్ మండలంలోని పాఠశాల విద్యార్థులైన సన ఫాతిమా స్టేట్ లెవల్లో మూడవ ర్యాంక్,శ్రీహన్ జోనల్ లెవెల్ లో ఫస్ట్ ర్యాంక్,సృజన్ జోనల్ లెవెల్ లో మూడవ ర్యాంక్ సాధించినందుకు హైదరాబాద్లో న్యూ హరిజోన్స్ పాఠశాలను స్టేట్ లెవెల్ బెస్ట్ స్కూల్ అవార్డు ఎంపిక చేయడం జరిగిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్,ఒలంపియాడ్ ఉపాధ్యాయినిలు శైలజ,కారుణ్యలను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం,సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కుంపు అండ్ కరాటే పోటీలకు

# చెన్నూరు విద్యార్థుల ప్రతిభ



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

ఈ ఆదివారం రోజు మందమరిలో కృష్ణ గార్డెన్ లో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి కుంపు అండ్ కరాటే ఛాంపియన్షిప్కు చెన్నూర్ టైగర్ ఫిస్ట్ సంస్థకుచెందిన విద్యార్థులను అత్యంత ప్రతిభ కనబరిచారని మాస్టర్ పీ పూజిత తెలిపారు బాలికల కటా విభాగంలో షియానవాజ్ బంగారు పతకం వేదశ్రీ వెండి పథకం ఆయుర్ శ్రీ కాంస పతకం సాధించగా బాలుర కట్ట విభాగంలో జే మణిదీప్ బంగారు పతకం సాధించగా బాలికల స్పారింగ్ విభాగంలో పి సంజన బంగారు పతకం ఆయు కంసా పథకం సాధించగా బి గ్రూప్ లో స్పారింగ్ విభాగంలో సాత్విక బంగారు పతకం ఖుషితా వెండి పతకం సాధించగా సి గ్రూప్ ధరణి బంగారు పతకం సాధించారు బాలుర స్పారింగ్విభాగంలో ప్రజ్వల్ రెడ్డి బంగారు పతకం మన్విత్ కంసా పథకం బి గ్రూప్ స్పారి విభాగంలో మణికానందన్ బంగారు పతకం సాధించగా బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో వెంకటేష్ వెండి పథకం సాధించాడు గెలుపొందిన విద్యార్థులకు టైగర్ ఫిష్ సంస్థ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మాస్టర్ మోయిన్ ఖాన్ మరియు మాస్టర్ తాజ్ తిరుపతి రంజిత్ రమ్య నవీన్ ప్రణయ్ ప్రశాంత్ మాస్టర్లు అభినందించారు.

జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్

# అందజేసిన మంత్రి దామోదర్



వాస్తవం : అందోల్

ఊపిరితిత్తుల సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్న జోగిపేట వాసికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేశారు. జోగిపేట 16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం చాలాకాలంగా ఊపిరితిత్తుల సంబంధించిన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇదివరకే చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని, ప్రతినెలా 10 వేల రూపాయలు వెచ్చించి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బై ప్యాక్ మెషిన్ అద్దెకు తెచుకుంటునట్లు 16 వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు సోమవారం మినిస్టర్ క్వార్టర్స్లో మంత్రి దామోదర చేతుల మీదుగా మల్లేశం కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బై ప్యాక్ మెషిన్ అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# రజకులపై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

ఇర్విన్‌లో బహుజన నాయకుల రాస్తారోకో

వాస్తవం :మాడుగుల



గత 18 తారీకు రోజు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో రజకులు గణేష్, చంద్రకళ,మౌనిక లపై జరిగిన అగ్రకుల దురహంకార దాడికి నిరసనగా ఇర్విన్ గ్రామ చౌరస్తాలో రజక, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు,రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అగ్రవర్ణాల దురహంకార వైఖరి నశించాలని నినాదలు చేస్తూ,భారీ ఎత్తున వాహనాలను స్థంభింపజేశారు.ఈ సందర్బంగా బహుజన నాయకులు మాట్లాడుతూ రజకులు టికెట్ లేకుండా గుడిలోని ప్రవేశించారనే నెపంతో కుల దురహంకారంతో అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు అతి భయంకరంగా వారి పై దాడి చేయడం బాధాకరమని,రెండు నెలల పసిబిడ్డని కాలితో తన్ని చంపడం అత్యంత అమానుషం అని అన్నారు.వెంటనే నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. దాడి జరిగి నాలుగు రోజులైన నిందితులను అరెస్ట్ చేయకపోవడం శోచనీయమని అన్నారు.రజక కుటుంబానికి అండగా ఉండి, న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదమోని దళపతి గౌడ్,రజక సంఘం నాయకులు బొడ్డు శంకర్,బొడ్డు యాదయ్య,పగడాల శ్రీశైలం,పగడాల ధర్మ,పగుడాల వెంకటేష్ డాక్టర్,చెంగోలు నరేష్,బహుజన నాయక్పులు వెంకటయ్య గౌడ్,జవాజి,కాటం గౌడ్,ఉడుతల మురళి గౌడ్,గాదెమోని ఆంజనేయులు గౌడ్,దామర్ల అశోక్,కొర్పోల్ నారయ్య, ఇర్వింటి బుపేష్ చారి, మహేంద్రా చారి,పల్లెటి వెంకటయ్య,ఒగ్గు మల్లేష్, బావండ్లపల్లి సాలయ్య, గుండమల్ల శ్రీను,పెంటమల్ల ఆనందం,మాడ్గుల శ్రీశైలం, యాదయ్య,కంచుకట్ల లక్ష్మయ్య,జంపుల యాదగిరి,సయ్యద్ ముస్తఫా,సయ్యద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల పంపిణీ**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



లైసెన్సుడ్ సర్వేయర్‌లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో సోమవారం 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్బంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు చెందిన 66 మంది సర్వేయర్లకు లైసెన్సులు గతంలో అందజేసిందని గుర్తు చేశారు. గత ఏడాది జిల్లాకు చెందిన సివిల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 50 రోజుల పాటు శిక్షణ ప్రభుత్వం అందించిందని, వారిలో శిక్షణ పూర్తి చేసుకొని పరీక్షలో పాస్ అయిన 25 మందికి లైసెన్స్ పత్రాలను అందించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ పొందిన వారు అందరు వారికి కేటాయించిన మండలాల్లో అందుబాటులో ఉండాలని, ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్,నటరాజ్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

### పల్లె వెలుగు బస్సులో

# ఎక్స్ ప్రెస్ ఛార్జి వసూలు




వాస్తవం : మంథని

మంథని బస్టాండ్ నుంచి కరీంనగర్ వెళ్తున్న టిఎస్ 22 టి 7244 పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల వద్ద నుంచి ఎక్స్ ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారు.దీంతో ప్రయాణికులు ఆశ్చర్యానికి గురై! ఇదేంటని ప్రశ్నించిన కొందరు ప్రయాణికులకు బస్సు ఎక్కేముందే ఎక్స్ ప్రెస్ అని చెప్పాము కదా అని ఆ బస్సు కండక్టర్ సమాధానం చెప్పడంవిశేషం, మంథని డిపో నుంచి గత కొద్ది రోజులుగా పల్లెవెలుగు ఆర్డినరి బస్సులను వేసి ఎక్స్ ప్రెస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని అధికారులకు చెప్పినప్పటికి మంథని డిపో యాజమాన్యం తీరు మాత్రం మారడం లేదంటున్నారు.పల్లె వెలుగు బస్సులు వేసి ఎక్స్ ప్రెస్ చార్జీలు వసూలు చేస్తే పేద,మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొడుతున్న మంథని బస్సు డిపో మేనేజర్ పై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.మంథని నుండి ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఆర్టీసీ చార్జీల పేరిట ఇబ్బందులకు గురి చేయవద్దని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకాల సురేష్ డిమాండ్ చేశారు.

### సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన

# సర్పంచ్ ధారవేణి సాయికుమార్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఇసంపేట గ్రామం గ్రామంలోని మల్లన్న గుడి వద్ద నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ దార వేణి సాయికుమార్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ సాయికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది.దీనిలో భాగంగానే గతంలో ఊర్లో ఉన్న భక్తులు మల్లన్న దేవుడికి దర్శించుకోవడానికి దారి సౌకర్యం లేక భక్తులు ఇబ్బంది పడడం చూసి మల్లన్న గుడి నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మండలంలోని గొప్ప గ్రామంగా చెప్పుకునే విధంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ ధారవేణి సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారవేణిసాయికుమార్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# మంథనిలో నేటి నుండి గరికపాటి ప్రవచనాలు

**అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వాహకులు**

**వాస్తవం : మంథని**

మహా సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాలు మంగళవారం నుండి మూడు రోజులపాటు మంథనిలో ధర్మ ప్రచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించనున్న గరికపాటి ప్రవచనాలకు ధర్మ ప్రచార సంస్థ నిర్వాహకులు అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయం వారంలో గరికపాటి ప్రవచనాలు నిర్వహించే సభా ప్రాంగణం వద్ద మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు వైస్ ఛైర్మెన్ ముస్కుల సహేందర్ రెడ్డి,అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో సభా ప్రాంగణం సుందరంగా ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ గరికపాటి నరసింహారావుచే నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రవచనాల కోసం వస్తున్న గరికపాటికి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి అయ్యప్ప దేవాలయం వరకు మహిళల కోలాటాల తో వేద పాఠశాల విద్యార్థులతో ఆయనకు స్వాగతం పలకడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.ప్రవచనాలు ఆలకించటానికి



పట్టణ ప్రాంతంలో ఉండే గాక ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఇది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లయన్స్ సభ్యులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సందర్భంగా సన్మానం

**వాస్తవం : అందోల్**

జోగిపేట లయన్స్ క్లబ్ సభ్యులు ఇటీవల ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం పట్ల ఆదివారం రాత్రి స్థానిక లయన్స్ భవన్ లో వారిని ఘనంగా సత్కరించారు. అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గా ఎస్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లుగా పట్లూరి శివ శేఖర్, తోట్ల రామకృష్ణ, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, పల్లె మంజుల శ్రీకాంత్, రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్, అక్సాని పల్లి సర్పంచ్ మధుమతి హరి నారాయణ వర్మ లు ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందడంతో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ డాక్టర్ కే. అనంత రెడ్డి, సీనియర్ క్లబ్ సభ్యులు ఎస్. జగన్ మోహన్ రెడ్డిలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రవి శేఖర్ రెడ్డి, జీ. సంతోష్,



కోశాధికారి ఎం.మల్లేశం,క్లబ్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ లయన్స్ సభ్యులు రాబోవు రోజుల్లో అందోలు నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా పోటీ చేసి గెలవాల్సిన అవసరం ఉందన్నారు.రాబోవు రోజుల్లో రిజర్వేషన్లు మారనున్న సందర్భంగా సభ్యులు ఇప్పటి నుంచే తమ పనుల్లో నిమగ్నం కావాలని ఆయనసూచించారు. ప్రజల్లో లయన్స్ క్లబ్ సభ్యులకు మంచి పేరు ఉందని ఆయన అన్నారు.

**ఉపాధిహామీ పనులను**

## ప్రారంభించిన సర్పంచ్



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్ పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం ఉపాధిహామీ పనులనుప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా నిరుద్యోగులకు,భూమి లేని నిరుపేదలకు ఉపాధి పొందడానికి అవకాశం ఉంటుంది. కావున గ్రామ ప్రజలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని, వేసవి కాలం సమీపిస్తున్నందున ఎండ తీవ్రత నుండి జాగ్రత్తగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలుపాల్గొన్నారు..

**రాష్ట్ర స్థాయిలో డబుల్ మెడల్స్‌తో**

# మెరిసిన మంచిర్యాల ధనుష్

**సీఎం కప్--2025లో అండర్--15లో కాంస్యం, అండర్17 మిక్స్‌డ్ డబుల్స్‌లో రజతం**

**జైపూర్ : వాస్తవం**

ముఖ్యమంత్రి కప్ 2025 రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మంచిర్యాల జిల్లా యువ క్రీడాకారుడు ధారావత్ ధనుష్ అద్భుత ప్రతిభ కనబరిచి రెండు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఎగరేశాడు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో ధనుష్ సత్తా చాటడం విశేషం.మొదట మంచిర్యాల జిల్లా స్థాయి పోటీల్లో ఆకట్టుకునే ప్రదర్శనతో రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన ధనుష్,అక్కడ కూడా అదే జోరును కొనసాగించాడు. అండర్--15 సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం అందుకున్నాడు.అలాగే అండర్--17 మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో గుండా అనన్యతో జతకట్టి రజత పతకం కైవసం చేసుకుని డబుల్ మెడల్స్‌తో మెరిశాడు.ధారావత్ పంతుల, డీజీఎం (జుడవీ), చీఫ్జా రామగుండం (ఎన్టీపీసీ) తనయుడైన ధనుష్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని గరుడ అకాడమీలో కోచ్ నరేందర్ రాజు మార్గదర్శకత్వంలో




కఠిన సాధన కొనసాగిస్తున్నాడు.తన శిష్యుడు రాష్ట్ర స్థాయిలో రెండు పతకాలు సాధించడం గర్వకారణమని కోచ్ నరేందర్ రాజు తెలిపారు. త్వరలోనే జాతీయ స్థాయిలో కూడా ధనుష్ రాణిస్తాడనే విశ్వాసం వ్యక్తం చేశారు.తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ధనుష్ విజయం మంచిర్యాల జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకువచ్చింది. ఈ విజయంతో సింగరేణి కుటుంబ సభ్యులు, ఎన్టీపీసీ అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.జిల్లా ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు,స్నేహితులు ధనుష్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**పసి బిడ్డపై దాడి చేసిన వారిని**

## తక్షణమే అరెస్టు చేయాలి

**మార్కుక్ : వాస్తవం**



నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా రజక పసి బిడ్డపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో రజక సం ఘం సీనియర్ నాయకులు పాపోల్ల రాజు మాట్లాడు తూ విలేకరులతో మాట్లాడుతూ దాడికి పాల్పడిన ఎనిమిది మందిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థా యిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసా గుతుందని స్పష్టం చేశారు. సంఘటనపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)**

వేములవాడ నియోజక వర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన మర్రిపెల్లి బ్రహ్మం, వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్‌లో మరణించిన చిశీదం చిన్న లచ్చయ్య, వేములవాడ పట్టణంలో మరణించిన బూరుగు రజిత ల కుటుంబాలను సోమవారం బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగ మనోహర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గంగం మహేష్ రెడ్డి,దుబ్బ రవి, ఉప్పులూటి గణేష్,అల్లూరి గంగారెడ్డి, కొడిగంటి శ్యామ్, బోయిని నాగరాజు,జగన్,అనిల్,అంజయ్య గౌడ్, మహి



పాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పులి రవి,శీలం విజయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త ఆలోచనలకు ప్రేరణ పరిశోధనలు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి**

**వాస్తవం : హుస్నాబాద్**

విద్యార్థులు పరిశోధనా రంగంలో అభిరుచి ఏర్పరచుకున్నప్పుడే నూతన ఆవిష్కరణలు చేయగలరని హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ మరియు ప్రాజెక్టుపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యశాలకు ముఖ్యఅతిథిగా విజయగిరి బిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు డిగ్రీ చదువుతూనే పరిశోధనా రంగం పట్ల అభిరుచిని కలిగి ఉండి, అనేక కొత్త విషయాలను కనిపెట్టాలని అన్నారు. దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలిచి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్ గా హాజరైన కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ క




ళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బూర్ల నరేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... రిసెర్చ్ మెథడాలజీ యొక్క ప్రాధాన్యతను అందులోని అంశాలను మరియు ప్రాజెక్ట్ రిపోర్ట్ ను తయారు చేసే పద్ధతిని కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ వి. చంద్రమౌళి, కామర్స్ లెక్చరర్ రమేష్, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు మరియు అధ్యాపకులు అనిత,సుధా మాధురి, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, లక్ష్మి ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారం పై ఆరా తీసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**వాస్తవం : వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)**

వేములవాడ నియోజకవర్గం లోని చందుర్తి మండల కేంద్రం శివారులోని అటవీ ప్రాంతంలో భీమారం మండలం మోత్కురావుపేటఅటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారిస్తుంది అనే సమాచారంతో సోమవారం ఫారెస్ట్ రేంజు అధికారులను వివరాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు.మొన్నటి రోజున భీమారం మండలం మోత్కురావుపేట కథలాపూర్ మండలం తుర్తి) అటవీ ప్రాంతంలో పాదముద్రాల గుర్తించినట్లు ప్రభుత్వ విప్‌కు అటవీ శాఖ అధికారులు తెలిపారు.పెద్దపల్లి జన్నారం అడవుల నుండి బయలుదేరి యాదాద్రి భువనగిరి అడవులు మీదిగా తిరుగుతూ ప్రస్తుతం చందుర్తి మోత్కూరావుపేట అటవీ ప్రాంతంలో పాదముద్రాల గుర్తించినట్లు విప్‌కు అధికారులు తెలిపారు.పూణే నుండి వచ్చిన ప్రత్యేక బృందాలు రావడం జరిగిందని,పెద్దపులి వేటగాళ్లు పెట్టిన ఉచ్చులని కూడా తొలగించుకుంటూ పెద్దపులి ని సురక్షితంగా ఉంచడం కోసం రెస్క్యూ సిబ్బంది పని చేస్తున్నారని విప్‌కు అధికారులు తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతూ ...మోత్కురావుపేట నుండి చందుర్తి అడవి ప్రాంతం రోడ్డు గుండా వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్థానిక ప్రజల్లో భయం నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అటవీ శాఖ అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు.గ్రామస్తుల భద్రత దృష్ట్యా సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పులుల సంచారం ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో కట్టివేయాలని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.


# మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

**సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత**



**వాస్తవం : మంథని**

మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ సహేంధర్ రెడ్డి,కౌన్సిలర్లు మొత్తం పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులు నూనెలు దుస్తుల కూలీ డబ్బులు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలు తీసుకుంటూ నష్టపోతున్న ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంట్రాక్టు లిస్టులో విలీనం చేయాలని అలాగే ఈ మధ్యకాలంలో తీసుకున్న ఆరుగురు కార్మికులను కూడా కాంటాక్ట్ పద్ధతిలోకి తీసుకురావాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నూతన పాలకవర్గానికి అందజేశారు.ఈ కార్యక్ర మంలో యూనియన్ గౌరవ సలహాదారుడు చింతల గోవింద్,గౌరవాధ్యక్షుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరటట్రంకల సురేష్,యూనియన్ నాయకులు మల్లేష్, చందు,గట్టయ్య, జంపయ్య,అనిల్,రాజయ్య,భాగ్య,పోచమ్మ పాల్గొన్నారు.




# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ**

**ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె.అరుణ శ్రీ,డి.వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో జనరల్,వోకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని,వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని,పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు,స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని,పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు.పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపా రు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమ న్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించా లని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు ప రీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,అవసరమైన మౌళిక సదుపా యాలు కల్పించాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించా రు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అను కూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిం టెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్



చేయాలని,ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన,పెద్దపల్లి ఆర్డిఓలు గంగయ్య,సురేష్,ఏసీపీ జి.కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్,రమేష్ సంబంధిత అధికారులు,చీఫ్ సూపరెండెంట్ లు,పాల్గొన్నారు.

# తన్నిన కాళ్లకు సంకెళ్లు పడాల్సిందే

**నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఘటన**
**మల్లన్న జాతరలో కులవివక్ష దాడి**
**ఘర్షణలో రెండు నెలల శిశువు మృతి**
**సర్పంచ్, అగ్రనాయకులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్**
**డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా కులవివక్ష చూపుతూ ఆలయానికి వెళ్లిన వారిపై దాడి చేసి రెండు నెలల చిన్నారిని కాలితో తొక్కి హత్య చేసిన సర్పంచ్, అగ్రనాయకులపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు,జిల్లా నాయకులు కొల్లూరి మైసయ్యలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మల్లన్న జాతర సందర్భంగా వెనుకబడిన వర్గానికి చెందిన చాకలి చంద్రకళ కుటుంబం దర్శనం కోసం ఆలయానికి వెళ్లగా ప్రవేశ ద్వారం వద్ద అడ్డుకున్నారని తెలిపారు. కుల దూషణలు చేస్తూ దాడి జరిపినట్లు ఆరోపించారు.ఆ ఘర్షణలో రెండు నెలల పసికందును కాలితో తొక్కిన ఘటన అత్యంత అమానుషమని అన్నారు. తీవ్ర గాయాలతో ఉన్న శిశువు అనంతరం ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని కలచివేసే విషయమన్నారు. కులవివక్ష ఆధారంగా ఆలయ ప్రవేశాన్ని నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని, బాధ్యులపై హత్య కేసుతో పాటు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక క్రిమినల్ ఘటన మాత్రమే కాదని, భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వం, గౌరవం, ఆరాధనా స్వేచ్ఛ మరియు మానవ హక్కులపై జరిగిన తీవ్రమైన దాడిగా అభివర్ణించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రాచర్ల గొల్లపల్లిలో రోడ్డు ఆక్రమణల తొలగింపు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించేందుకు గ్రామ సర్పంచ్ కొండ రమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం చర్యలు చేపట్టింది. సుమారు 15 రోజుల క్రితమే సంబంధిత దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసినప్పటికీ మార్పు కనిపించకపోవడంతో అధికారులు, పాలకవర్గ సభ్యులు రంగంలోకి దిగారు.రోడ్డుపై ఏర్పాటు చేసిన షెడ్లు, ముందువైపు పొడిగింపులు తదితర ఆక్రమణలను స్వయంగా పర్యవేక్షిస్తూ తొలగించారు. ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారిని విస్తరించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరోసారి అక్రమ కట్టడాలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం అందరూ సహకరించాలని కోరారు.

# ఉత్పత్తి లక్ష్యాలు సాధనలో రాజీ లేదు

## భద్రతకు ప్రాధాన్యం

జైపూర్ : వాస్తవం



ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను కచ్చితంగా సాధించడంతో పాటు భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించవద్దని శ్రీరాంపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ స్పష్టం చేశారు.సోమవారం శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఐకే-1ఏ, ఓసీ ప్రాజెక్టుల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారీ ఉత్పత్తి మరియు రవాణా లక్ష్యాలను అధిగమించేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు.భూగర్భ గనుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, గనుల జీవితకాలం పెరగాలంటే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అందరూ కలిసికట్టుగా సాధించాలని పిలుపునిచ్చారు.అలాగే ఇందారం ఉపరితల గనికి కేటాయించిన 1.5లక్షల టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.పనితీరు మెరుగుపర్చేందుకు సాంకేతిక వినియోగం, సమయపాలన, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఇందారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, గని మేనేజర్లు నాగన్న, శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణారావు,అదనపు మేనేజర్ కదాసి శ్రీనివాస్, గని రక్షణాధికారి లక్కాకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో**

# జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన



వాస్తవం : సంగారెడ్డి

గత వారం రోజులుగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సంగారెడ్డి జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 21 పతకాలు (6-బంగారు,8-రజత,7-కాంస్య) సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ గారు మాట్లాడుతూ, క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

# నూతన బస్సు సర్వీసులు ప్రారంభం



వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి భద్రాచలం, బాసర, ఆదిలాబాద్ కు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ వెంకన్న తెలిపారు. సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి జెండా ఊపి బస్సు సర్వీసులను ప్రారంభించారు. అనంతరం బస్సులో టికెట్ తీసుకొని కొద్ది దూరం ప్రయాణించారు. హుస్నాబాద్ నుండి ఆధ్యాత్మిక, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో మూడు నూతన బస్సు సర్వీస్ లను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వెంకన్న తెలిపారు. హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి ఆదిలాబాద్ కు ఉదయం గం.7:40 లకు,మధ్యాహ్నంగం. 1:40 లకు రెండు సర్వీసులను కరీంనగర్, లక్సెట్టిపేట, బాసర ద్వారా ఆదిలాబాద్ కు వెళ్లనున్నట్లు చెప్పారు. అలాగే మరొక బస్సును భద్రాచలం కు తెల్లవారుజామున గం.5:00 కు హనుమకొండ ద్వారా భద్రాచలంకు చేరుకుంటుందని వెల్లడించారు. ప్రయాణికులు బస్సు సర్వీస్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190


# వైకుంఠధామ రథం అప్పగింత

## దుబాయ్ గ్రూప్‌కు అభినందనలు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామ వాస్తవ్యులు పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన పలువురు దుబాయ్ వాట్స్ ఆప్ గ్రూపు సభ్యులుగా ఏర్పడి దాదాపు 3 లక్షల రూపాయలు చందాలుగా పోగుచేసి వైకుంఠ రథాన్ని తయారు చేయించారు .ఈ రథాన్ని గ్రామ పంచాయతీ కి సోమవారం అప్పగించారు.అంతేకాకుండా ఇప్పటివరకు 15 లక్షల రూపాయలను చందాలుగా తయారుచేసి గ్రామంలో వివిధ కార్యక్రమాలకు పంపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ ఎఎస్పీ రిత్విక్ సాయి మాట్లాడుతూ.... పొట్టకూటి కోసం విదేశానికి వెళ్లి కొన్ని సందర్భాల్లో బిజి లైఫ్ లో ఉండి గ్రామాన్ని పట్టించుకునే పరిస్థితి లేకున్నా వారి కష్టార్జితం నుండి గ్రామాభివృద్ధికి సహాయం చేయాలన్న స్ఫూర్తితో వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి చందాలతో వైకుంఠ రథాన్ని తయారు చేయించి గ్రామానికి అందించిన గ్రామాభివృద్ధి కమిటీ- దుబాయ్ గ్రూపు సభ్యులను అభినందిస్తూ పుట్టినప్పుడు చాలా వేడుకలు ఏ విధంగా అయితే చేసుకుంటామో చనిపోయిన వారిని కూడా సకల మర్యాదలు చేయాలని సుప్రీంకోర్టు హక్కు కల్పించారని అన్నారు. గ్రామానికి అందించిన వైకుంఠ రథాన్ని గ్రామపంచాయతీ వారు కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు, ఎస్ ఐ జిల్లెల్ల రమేష్, గ్రామ సర్పంచ్ మందాల శారద, ఉపసర్పంచి అనపర్తి నరేష్ కుమార్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర , గ్రామ వార్డు సభ్యులు పత్తిపాక లావణ్య, అర్శం అనూష, ఈసరి శిల్ప, లింగాల శ్రీనివాస్,పాటి సుధాకర్, తూమ్ గణేష్, గుంటపల్లి నారాయణ, పిట్ల మనోహర్,లక్కె సుదర్శన్,దుబాయ్ గ్రూప్ సభ్యులు పులి భాస్కర్, కొట్టె ప్రసాద్, అర్శం లోహిత్, ద్యావనపెల్లి లక్ష్మీనారాయణ, కోన నరేష్, కొడగంటి గంగాధర్, కొడగంటి దేవయ్య,నరేష్,మధు సూధన్,తోగరి గంగాధర్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# వార్డ్ సభ్యుల శిక్షణా కార్యక్రమం ఘనారంభం

జైపూర్ : వాస్తవం

జైపూర్ మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో సమర్థవంతమైన పాత్ర పోషించేందుకు ఈ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ( టి ఓ టి)ల ద్వారా గ్రామ పంచాయతీ పరిపాలన, స్థానిక సంస్థల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, పారదర్శకత, గ్రామ సభల నిర్వహణ, శానిటేషన్ చర్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వార్డ్ సభ్యులకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.రెండు విడతల్లో శిక్షణమొదటి విడతగా ఫిబ్రవరి 23 నుండి 27.వరకు 10 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డ్ సభ్యులకు శిక్షణ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.రెండవ విడతగా మార్చి 4 నుండి 8. వరకు మరో 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ నిర్వహించనున్నారు.ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలతో సమన్వయం, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన





గ్రామాల పురోగతికి కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ,అధ్యక్షత వహించగా,మండల తహసీల్దార్ వనజా రెడ్డి,మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు,సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. వారితోపాటు టి ఓ టి లు పి.సురేశ్,రమేష్, దేవేందర్,ఎం.సురేశ్, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఒంటరి మహిళకు సొంత ఇల్లు నిర్మాణం

### అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, మిత్రబృందం



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన వరాల సుగుణ అనే యువతి గత కొద్ది సంవత్సరాల నుండి కూలిపోయినటువంటి ఇంటిలో నివసించడం జరుగుతుంది.ఆమెకు తోడు ఎవరూ లేకపోవడంతో ఆ కూలిపోతున్నటువంటి ఇంటిని ఎవరు కూడా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే ఆ గాలులకు, వర్షానికి గొడలు కొద్దికొద్దిగా కూలిపోవడం జరుగుతుంది. ఆ గృహిణి ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని జీవనం కొనసాగించడం జరుగుతుంది. ఆ సమస్యను తెలుసుకున్నటువంటి గ్రామ సర్పంచ్ రవి ఆమె ఇంటి వద్దకు వెళ్లి ఆమె సమస్యను తెలుసుకొని తక్షణమే సర్పంచ్ రవి నాయక్ ఆమెకు నూతన గృహం నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగానే సర్పంచ్ రవి నాయక్, వారి మిత్రబృందం సహకారాలతో ఈ మహిళకు ఇల్లు నిర్మించడం జరుగుతుంది.ఈ శుభ కార్యక్రమానికి ముందుకు వచ్చినటువంటి సర్పంచ్ రవి నాయక్ ,వారి మిత్ర బృందానికి వరాల సుగుణ, గ్రామ ప్రజలు అభినందనలు తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు రవి నాయక్, వారి మిత్ర బృందం ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్యకి

## కనకమామిడి నరేందర్ గౌడ్ ఆర్థిక సాయం



వాస్తవం : శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్‌కు చెందిన సాంబయ్య ఆరోగ్యం బాగా లేక కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్‌లో ఉన్నాడని తెలుసుకొని కనక మామిడి నరేందర్ పరా మర్శించారు అనంతరం డాక్టర్‌తో మాట్లాడి వారి ఆ రోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సుహృత్ ట్రస్ట్ ద్వారా 20000/- రూపాయల చెక్‌ను ఇచ్చారు. ఈ సందర్భంగా కనక మామిడి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాంబయ్య కు టుంబానికి ఇంకా ఏమైనా అవసరం ఉన్న ఆదుకుం టామని,నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సాంబయ్య కుటుంబ సభ్యులు నరేందర్ గౌడ్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష

### సిరిసిల్ల డీఎస్పీ కె నాగేంద్ర చారి

వాస్తవం : సిరిసిల్ల

మద్యం సేవించి వాహనాన్ని నడిపిస్తే చర్యలు తప్పదని సిరిసిల్ల డిఎస్పీ కె నాగేంద్ర చారి హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో గడిచిన 20 రోజులలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో 364 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ప్రకటించారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహిస్తున్న డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ కె నాగేంద్ర చారి మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృతంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా గడిచిన 20 రోజులలో సబ్ డివిజన్ పరిధిలో 364 మశీదుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగు



తుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో సిరిసిల్ల పట్టణ సిఐ కె కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# పసికందు మృతిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలి

**వాస్తవం : చందుర్తి**



నాగర్ కర్నూల్‌లో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన పసికందు ఆత్మకు శాంతి కలగాలని, అగ్రవర్ణ అహంకారంతో రజక కుటుంబంపై దాడి చేసినవారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని చందుర్తి మండలం రజక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.చందుర్తి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో రజక కుటుంబం పై జరిగిన హేయమైన చర్యను సోమవారం నిరసిస్తు రెండు నెలల పాపను ముక్కుల పచ్చలారని పసికందును చంపడం, గుడిళ్ళోకి వంద రూపాయల రుసుము చెల్లించే దర్శనం చేసుకొని పోవాలని ఒక నియమమాన్ని పాటించాల్సిందని,రజక కులాస్తురాలైన మూడు నెలల పాపను ఆ కుటుంబాన్ని విపరీతమైన పదజాలంతో తిడుతు వాళ్లపై చేయి చేసుకున్న సందర్భంలో ఆ యొక్క పాపను కూడా కొట్టి చంపడం హేయమైన చర్య కు బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక మండల శాఖ అధ్యక్షులు సుద్దాల నర్సయ్య , ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి వెంకటి, శ్రీకాంత్,గంగరాజ,మహేష్,శ్రీకాంత్,లింగంపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు లేవు

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

**వాస్తవం : మోత్కూర్**




మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని శ్రీ సాయి గాయిత్రి పెట్రోల్ బంకుల్లో అధికారుల పర్యవేక్షణ లోపించి బంకుల్లో కనీస వసతులు లేక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని,కనీస వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీసాయి గాయిత్రి పెట్రోల్ బంకులో ఏలాంటి కనీస వసతులు వినియోగంలో లేవని,పెట్రోల్ కోసం వచ్చే వినియోగదారులు జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో విద్యుత్ వచ్చేవరకు దాదాపు అర గంట వరకు వినియోగదారులు నిరీక్షణ చేయవలసి వస్తుందని అన్నారు.పెట్రోల్ బంకుల్లో జనరేటర్,గాలి పంపు, మరుగుదొడ్లు,మంచినీరు లాంటి కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వ నిబంధలు ఉన్నా, బంకుల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు.అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా,నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న బంకు యజమానుల పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నా అన్నారు.

# సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామ,విద్య అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### హిందూస్తాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టె పనులపై ఎం.ఓ.యూ కుదుర్చుకున్న జిల్లా కలెక్టర్

**వాస్తవం : పెద్దపల్లి**



సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టాల్సిన పనులపై ఎం.ఓ.యూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ వారు జిల్లా లో వివిధ ప్రాంతాలలో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టాల్సిన పనుల గురించి ఎంఒయూ కుదుర్చుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా బలమైన పరిపాలనతో పాటు సమాజ కేంద్రిత చర్యల ద్వారా ముందుకు సాగుతోంది. పెద్దపల్లి జిల్లాలో మా ప్రధాన ప్రాధాన్యత గ్రామీణ మౌలిక వసతులను దృఢపరచడం,ప్రజా సంస్థలను బలోపేతం చేయడం,స్థానిక వ్యాపారవేత్తలకు అవకాశాలు కల్పించడం.మహిళా సాధికారత,ఉమెన్ అండ్ యూత్ స్కిల్ డెవలప్మెంట్ ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వసనీయ కార్పొరేట్ భాగస్వామ్యాన్ని వినియోగించి,నీటి భద్రత,విద్య మరియు మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి కార్యక్రమాల వంటి జిల్లా ప్రాధాన్య అంశాలను ముందుకు తీసుకెళ్లడానికి మాకు సహకారం లభిస్తోంది.ప్రాజెక్ట్ షైన్ కింద హెచ్‌సీసీబీ (హెచ్సిసిబి ) యొక్క సమగ్ర విద్యాభివృద్ధి గ్రామీణ అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత కల్పించమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముకుంద్ త్రివేది క్లస్టర్,సిఎస్ఆర్ హెడ్ శ్వేత పునీత,ప్రజా వ్యవహారాల మేనేజర్ తెలంగాణ కె. కృష్ణ,డీఎంఓ పెద్దపల్లి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# మీడియా ప్రజల గొంతుకగా నిలవాలి



**వాస్తవం :ఉప్పల్:** ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిక్ ఫోరం ఫౌండర్ చైర్ పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరిను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

### గ్రామపంచాయతీలో

# సమ్మర్ వాటర్ యాక్షన్ ప్లాన్



**వాస్తవం : కాటారం**

కాటారం మండలం చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దంతాలపల్లి,శ్రీనివాస కాలనీ,బొప్పారం ప్రాంతాల్లో వేసవికాలం నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో కలిసి వాటర్ ట్యాంకులను పరిశీలించారు. దంతాలపల్లి, బొప్పారం ప్రాంతాల్లో కొత్త బోర్లు మంజూరు చేయాలని గ్రామ ప్రతినిధులు కోరగా, సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ కొర్రల్ల రాజయ్య, అసిస్టెంట్ సంపత్, లైన్మెన్ వెంకటేశ్వర్లు, బాల్నే ప్రవీణ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### వనం జయరాజును

# సత్కరించిన సాయి జన్ శేఖర్



**వాస్తవం : ఉప్పల్**

నాచారం డివిజన్ బాపూజీ నగర్,సరస్వతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవ సారి నియమితులైన వనం జయ రాజును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పది సంవత్సరాల కాలంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సహకారంతో,సరస్వతి నగర్ కాలనీలో చాలా సంవత్సరాలుగా ఉన్న ముందు సమస్యను పరిష్కరించడమే కాకుండా రోడ్లు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయించారని,కొత్తగా కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు,కట్ట బుచ్చన్న గౌడ్,చంద్రశేఖర్,రోహిత్,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

### కరాటేలో సిల్వర్ మోడల్ సాధించిన

# లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు



**వాస్తవం : మోత్కూర్**

మోత్కూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు కరాటే లో నేషనల్ సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను సోమవారం ప్రిన్సిపాల్ ఓ.సత్యనాథ్ అభినందించి,మెడల్స్ అందజేశారు.విద్యార్థులు అన్నెపు ప్రేమకుమార్ పరుపుల్ బెల్ట్ విభాగం లో సిల్వర్,బోయిని మనోజ్ కుమార్ గ్రీన్ బెల్ట్ విభాగంలో సిల్వర్ అందుకోన్నారు.

# ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి
అయిలేని మల్లికార్జున్ రెడ్డి
వాస్తవం : హుస్నాబాద్



ఆశ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లు పరిష్కారించాలని కోరుతూ న్యాయమైన పోరాటానికి సిద్ధమవుతున్న తరుణంలో ముందస్తుగా పోలీసులు, ఆశ కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందని తప్పుబట్టారు. రోజంతా గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో ఇల్లు,పిల్లల్ని వదిలి పెట్టి ప్రజల కోసం కష్టపడుతూ జీవితం గడుపుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కూడా పిల్లలను ఉన్నత చదువులు ఎలా చదివిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? ఆశ కార్యకర్తలు 15 సంవత్సరాలకు పైగా ప్రభుత్వం ఇచ్చే పారితోషకంతో, తక్కువ జీతాలతో పని చేస్తున్నారని, వారిపట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే పోలీస్ లచే అరెస్టు చేయించడం, భయభ్రాంతులకు గురి చేయడం పనిగా పెట్టుకుందే తప్ప సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించే విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, కనీసం ఇప్పటికైనా ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని కోరారు.లేనిచో ఆశ కార్యకర్తలు చేసే పోరాటానికి మద్దతు తెలిపి,ప్రత్యక్షంగా పాల్గొని సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామన్నారు.

# అన్యాయాలను ఎదిరిస్తే అక్రమ అరెస్టులా

మైనారిటీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్
దిగజారుడు రాజకీయాలు
వాస్తవం : రాజేంద్రనగర్



పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయాలను ఎదిరిస్తున్న బిజెపి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి విమర్శించారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి రాజేంద్రనగర్ అరాంఘర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర అధ్యక్షుడిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు బిజెపి ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ పై దాడి చేసి ప్రజాస్వామ్య విలువలను మంటగలిపారని అన్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్రమంగా నిర్వహించకుండా చేతకాని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని మండిపడ్డారు. స్థానికంగా జరుగుతున్న అన్యాయాలను ఎదిరించిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పై దాడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ఆరాచకాలకు నిదర్శనమని పేర్కొన్నారు. అంతేకాకుండా బాన్సువాడ లో హిందూ మహిళలపై జరుగుతున్న దాడులపై ప్రశ్నిస్తే అరెస్టు చేయడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ఇస్ ముస్లిం ముస్లిం ఇస్ కాంగ్రెస్ అని చెబుతూ మైనారిటీ ఓటు బ్యాంకు కోసం దిగజారుడు రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపిందని ఆరోపించారు.హిందూ దేవాలయాలపై, హిందువులపై జరుగుతున్న దాడులను బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దాడులపై ప్రశ్నిస్తే ప్రజల నోరు నొక్కేస్తు ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్, శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,కొమరయ్య,జోగి రవి,సంతు గౌడ్,పాండు యాదవ్,రావుల భాస్కర్,బబ్లు,మురళి,విజయ్, అమర్, వెంకటేశ్, హరికృష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన

# మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

వాస్తవం : ఉప్పల్



చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని బీరప్ప గడ్డ లక్ష్మీనరసింహ ఆలయం ఎదురుగా ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ,డివిజన్ లో అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశల వారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, పెండింగ్‌లో ఉన్న శాంక్షన్ కావలసిన మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ, సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగమ అధికారులు కూడా నిర్మాణ సమ యంలో తప్పకుండా సిసి రోడ్డు పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి ,కోకొండ జగన్,గోవు ఆనంద్,ఇంద్రసేనారెడ్డి,బాలు,బస్తీ వాసులు బాలరెడ్డి,భాస్కర్ రెడ్డి,చంద్రమౌళి,లక్ష్మమ్మ, పార్వతమ్మ,రేణుక,సుజాత,వనజ, సరస్వతి,బాలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పూర్తి చేయండి

# మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి



వాస్తవం : జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్మిక నగర్ లో ఏర్పాటు చేస్తున్న బంచ్ కేబుల్ పనులను మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సోమవారం పరిశీలించారు పాత కరెంట్ తీగలకు బదులుగా సురక్షితమైన బంచ్ కేబుల్స్ వేయడం, స్తంభాల బలోపేతం, సబ్‌స్టేషన్ల పనులను వేగవంతం చేయాలని,షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా జాగ్రత్తలు వేలాడుతున్న తీగలను తొలగించి, బంచ్ కేబుల్స్ ఏర్పాటు పనులను సకాలంలో పూర్తి చేయాలనీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో మోతినగర్ సబ్ ఇంజనీర్ ప్రశాంత్ తో పాటు డివిజన్ సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు

## వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న పంట



వాస్తవం : దౌల్తాబాద్

అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలకు రావడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యారు.సోమవారం కురిసిన ఈదురుగాలులతో వచ్చిన వర్షంతో దౌల్తాబాద్ మండలం మహమ్మద్ షాపూర్ తో పాటు పలు గ్రామాల్లో పంటలు పూర్తిగా నేల కొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల నుంచి ఎరువుల వరకు భారీ ఖర్చులు పెట్టిన రైతులు అప్పులు చేసి సాగుచేసిన పంటలు కళ్ళముందే నాశనం అవడంతో రైతులు కన్నీరు పర్యంతమయ్యారు. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వీపర్ గా పనిచేసి కీర్తిశేషులైన ఇట్టబోయిన లచ్చయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి మంగమ్మ ఈరోజు ప్రత్యేక తరగతులు హాజరైన పదవ మరియు తొమ్మిదవ తరగతి (120) విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు మాట్లాడుతూ లచ్చయ్య అంకిత భావంతో పనిచేశాడని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో లచ్చయ్య కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుబేధారి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళా బృందం అవగాహన



**వాస్తవం: హనుమకొండ, ఫిబ్రవరి 23:**
జాగృతి పోలీస్ కళా బృందం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ పీటర్స్ ఫార్మసీ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. ఫణి మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడకూడదని సూచించారు. గంజాయి విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లయితే 8712584473 మొబైల్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. అలాగే చదువు యొక్క ప్రాముఖ్యత, ర్యాగింగ్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, డయల్ 100 సేవలు, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీ అధ్యాపక బృందం, బ్లూ కోట్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మధురానగర్ ప్రభుత్వ కాలేజ్‌లో అగ్ని ప్రమాదం

**అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది**



**వాస్తవం, గంగాధర, ఫిబ్రవరి 23**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో ఉన్న ప్రభుత్వ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. కాలేజ్ పరిసరాల్లో పేరుకుపోయిన పొడి చెత్తను కాల్చే క్రమంలో మంటలు ఒక్కసారిగా విపరీతంగా చెలరేగాయి. గాలివేగం కారణంగా మంటలు వేగంగా వ్యాపించి సమీపంలో ఉన్న విద్యుత్ తీగలకు అంటుకున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో కొంతసేపు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పరిస్థితి అదుపు తప్పుతుందనే ఆందోళనతో స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని సమర్థంగా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే విద్యుత్ తీగలు దెబ్బతినడంతో కొంతసేపు ప్రాంతంలో విద్యుత్ అంతరాయం కలిగింది. ఈ ఘటనపై అధికారులు స్పందిస్తూ, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చెత్తను కాల్చే చర్యలను నివారించాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కాలేజ్ సిబ్బందికి సూచించారు.

## ఘనంగా తాళ్లపాక అన్నమాచార్యుల వర్ధంతి



**వాస్తవం : వేములవాడ:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అన్నమాచార్యుల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యా యులు దుర్శేట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్




**వాస్తవం : రామగిరి**
రామగిరి మండలం సెంటినరీకాలనీ సింగరేణి ఫంక్షన్ హాల్ వద్ద పాత కక్షలను మనసులో పెట్టుకుని తమ్ముడిపై కత్తితో దాడి చేస్తుండగా అడ్డుకోబోయిన అన్నపై కూడా దాడి చేసి అతని మృతి చెందిన సంఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసిన వివరాలను రామగిరి పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ వెల్లడించారు. సంఘటన జరిగిన వెంటనే రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వ్యక్తిని వాహనంలో సెంటినరీ కాలనీ డిస్పెన్సరీకి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు కొమురయ్య భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ శ్రీనివాస్ దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టి, నమ్మదగిన సమాచారం ఆధారంగా మారుతీనగర్ హనుమాన్ గుడి వద్ద నిందితుడిని సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నా నిందితుడు బుర్ర కొమరయ్య అలియాస్ రాజ కొమురయ్య, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి. బేగంపేట్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. 2011 సంవత్సరంలో నిందితుడి కుమారుడు బుర్ర తిరుపతి గుండారం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆ ప్రమాదానికి తన బావ మొలంగూరి సత్తయ్య మరియు అతని అన్న మొలంగూరి కొమురయ్య కారణమని భావిస్తూ నిందితుడు వారిపై పగ పెంచుకున్నాడు. తరచూ వారిని చంపాలని బెదిరిస్తూ వచ్చాడు. తేది 21-02-2026న బేగంపేట్ గ్రామానికి చెందిన బుర్ర కుమార్‌స్వామి కుమార్తె వివాహం సెంటినరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో జరుగుతుండగా, ఆ కార్యక్రమానికి సత్తయ్య, కొమురయ్య ఇద్దరూ వస్తారని తెలిసి వారిని చంపాలని ముందుగానే పథకం రచించాడు. తన పల్సర్ బైక్‌పై తన పెద్ద కుమార్తెను తీసుకు వెళ్లి, ఇంటి నుంచి కత్తి తీసుకుని పెళ్లి మండపం వద్ద కుమార్తెను దింపి బయట వేచి ఉన్నాడు. సుమారు మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో మొలంగూరి సత్తయ్య, కొమురయ్య ఇద్దరూ కమ్యూనిటీ హాల్ నుంచి బయటకు వస్తుండగా గేటు వద్ద నిందితుడు వెనుక నుంచి వచ్చి అకస్మాత్తుగా సత్తయ్యపై కత్తితో దాడి చేశాడు. అతను కుడిచేతితో అడ్డుకోగా ఆ చేతిపై రెండు మూడు సార్లు పొడి చాడు. సత్తయ్య తప్పించుకోగా, అతని అన్న కొమురయ్య ఛాతీ ఎడమ వైపు బలంగా పొడవడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలాడు. అనంతరం నిందితుడు ఎవరైనా పట్టుకుంటారనే భయంతో కత్తిని తీసుకుని పల్సర్ బైక్‌పై అక్కడి నుంచి పారిపోయాడు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ రావు, రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ టీ.శ్రీనివాస్ మరియు కానిస్టేబుళ్లు బి.రాజ్‌కుమార్, అశోక్‌లను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ అభినందించారు.

# లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

## కన్య గారి నరసింహారెడ్డి




**వాస్తవం : రాజేంద్రనగర్**
అర్హులైన ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్య గారి నరసింహ రెడ్డి సూచించారు. సోమవారం సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజు భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లేబర్ కార్డుల కొరకు కార్మికుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు జే. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జి. విజయ్ ఆనంద్ గౌడ్, ఏఐటీయూసీ రాజేంద్ర నగర్ మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా, సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి. సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద గౌడ్, శ్రీరాములు మధు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**వాస్తవం : వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. మహాశివరాత్రి జాతర మహోత్సవం అనంతరం సోమవారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. వచ్చే భక్తులకు అనుకూలంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామి పి త్రి పాత్రమైన కోడెమొక్కలు సమర్పించారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా ఏర్పాట్లను ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి పర్యవేక్షించారు. భక్తులకు స్వామిని శీఘ్రంగా దర్శించుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**సీఐ నవీన్ కుమార్**




**వాస్తవం : జైపూర్:** జైపూర్ మండలంలోని ఇందారం ఎక్స్ రోడ్డు సమీపంలో సోమవారం ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు వాహనాల నడిపే విధానంపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అధిక వేగం, మొబైల్ ఫోన్ ఉపయోగం, తప్పుదారిలో ప్రయాణం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. చిన్నారులకు వాహనం నడిపేందుకు అనుమతి ఇవ్వకూడదని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, హోంగార్డ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌ది అరాచకపాలన

**బాల్క సుమన్‌కి కక్షపూరితంగా బెయిల్‌రాకుండా అడ్డుపడుతోంది**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తున్నదని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక



శోభకు గురి చేస్తున్నారని, దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామికి కౌన్సిలర్ కోడెమొక్కులు చెల్లింపు




**వాస్తవం: వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ మూడో వార్డు కౌన్సిలర్ గుడిసె సంతోషి-కరుణాకర్ దంపతులు స్వామివారిని సోమవారం దర్శించుకుని మొక్కులు సమర్పించారు.మూడో వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధిస్తే స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకుంటామని, గతంలో మొక్కు పెట్టుకున్న వారు ఆ మొక్కును ఈ సందర్భంగా తీర్చుకున్నారు.క్రిస్టియన్ మతానికి చెందిన వారు అయినప్పటికీ భక్తిశ్రద్ధలతో కోడెమొక్కులు చెల్లించారు.అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.

## బాడీబిల్డింగ్ పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ ధర్మయ్యకు బంగారు పతకం



**జైపూర్, ఫిబ్రవరి 23: వాస్తవం**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ధర్మయ్య బాడీబిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించారు.సైబరాబాద్ కమిషనరేట్‌లో నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2026లో 75 కిలోల విభాగంలో పాల్గొన్న ధర్మయ్య తన దృఢ కాయ నిర్మాణం, క్రమశిక్షణతో అద్భుత ప్రదర్శన ఇచ్చి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా డీసీపీ ఏ. భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్ కుమార్, ఎస్సై రాజశేఖర్‌లు ధర్మయ్యను అభినందించారు. విధుల్లోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చడం పోలీస్ శాఖకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.ధర్మయ్య విజయంతో జైపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిలో ఆనందం వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని ఆయన నిరూపించారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో చెన్నూరు విద్యార్థుల ప్రతిభ

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

ఆదివారం రోజు మందమర్రి కృష్ణ గార్డెన్‌లో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి కుంగుపు , కరాటే ఛాంపియన్షిప్‌కు చెన్నూర్ టైగర్ ఫిస్ట్ సంస్థకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపెట్టారని మాస్టర్ పి. పూజిత తెలిపారు. బాలికల కటా విభాగంలో షియానాజ్ బంగారు పతకం వేదశ్రీ వెండి పథకం ఆయుర్ శ్రీ కాంస పతకం సాధించగా బాలుర కట్ట విభాగంలో జే మణిదీప్ బంగారు పతకం సాధించగా బాలికల స్పారింగ్ విభాగంలో పి సంజన బంగారు పతకం ఆయు కాంస్య పతకం సాధించగా బి గ్రూప్ లో స్పారింగ్ విభా



గంలో సాత్విక బంగారు పతకం ఖుషితా వెండి పతకం సాధించగా సి గ్రూప్ ధరణి బంగారు పతకం సాధించారు. బాలుర స్పారింగ్ విభాగంలో ప్రజ్వల్ రెడ్డి బంగారు పతకం మన్విత్ కంసా పథకం బి గ్రూప్ స్పారి విభాగంలో మణికానందన్ బంగారు పతకం సాధించగా బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో వెంకటేష్ వెండి పతకం సాధించాడు. గెలుపొందిన విద్యార్థులకు టైగర్ ఫిష్ సంస్థ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మాస్టర్ మోయిన్ ఖాన్ , మాస్టర్ తాజ్ తిరుపతి ,రంజిత్ ,రమ్య, నవీన్, ప్రణయ్, ప్రశాంత్ మాస్టర్లు అభినందించారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వాస్తవం : పెద్దపల్లి(ఫిబ్రవరి 23) జిల్లా ప్రతినిధి**

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం బుర్హన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185, 187 సర్వేర్ నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతి నగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్



పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాం సానిపల్లి గ్రామానికి చెందిన వి.పైడయ్య,తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని,వారి పేరు మీద ఉన్న పట్టా భూమికి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

సకలం

# పరీక్షల సమయం

# ఒత్తిడి తగ్గేదెలా?

మంగళవారం
24.02.2026

**ఎగ్జామ్స్ సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి రోజురోజుకూ అధికమవుతోంది. తమ పిల్లలు మంచి మార్కులు సాధిస్తారో లేదా అని తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటోంది.**

## నిద్రకు దూరంతో మానసిక ఒత్తిడి

నిద్రపోవడం అంటే.. మెదడుకు శక్తినివ్వడమే. పరీక్షల సమయంలో అయితే.. జ్ఞాపకశక్తిని ఇవ్వడమే. చదివింది మెదడు మననం చేసుకోవడానికి, స్థిరపరచుకోవడానికి రాత్రి నిద్రే కాదు.. మధ్యాహ్నపు చిన్న కునుకు కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతుంటారు. ప్రస్తుతం పరీక్షల సీజన్ నడుస్తోంది. 10వ తరగతి , ఇంటర్మీడియట్ చదివే పిల్లలందరూ తమ పరీక్షల కోసం పుస్తకాలతో కుస్తీపడుతున్నారు. అంతకు ముందు పెద్దగా చదవని పిల్లలు సైతం పరీక్షలు అనగానే రాత్రంతా నిద్రమానేసి చదువుతుంటారు.రాత్రిళ్లు చాలా ఆలస్యంగా పడుకోవడం, మళ్లీ పొద్దున్నే త్వరగా లేవడం లాంటి చర్యలతో తమ నిద్ర సమయాన్ని కుదించుకుంటారు. దాంతో మామూలుగా నిద్రపోయే వ్యవధి కంటే చాలా తక్కువగా నిద్రపోతుంటారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ టెన్త్, ఇంటర్ విద్యార్థుల్లో ఒత్తిడి పెరిగిపోతోంది. మార్కులతో పాటు వివిధ ప్రవేశ పరీక్షల నేపథ్యంలో ఆందోళనకు గురవుతున్నారు. ఫలితంగా అనేక మంది నిద్రకు దూరమవుతున్నారు.

## పరీక్షలు జీవితంలో ఓ భాగం మాత్రమే

క్రికెట్‌లో ఎంత ఒత్తిడి ఉన్నా బ్యాటర్ బాల్‌పై మాత్రమే దృష్టి పెట్టి సిక్సర్, ఫోర్ ఎలా కొడతాడో విద్యార్థులు కూడా అలాగే ఒత్తిడిని అధిగమించి చదువుపై దృష్టిసారించాలి. దినచర్య, అభ్యసన కోసం ప్రణాళిక రూపొందించుకుని చిత్తశుద్ధి, ఏకాగ్రతతో సాధన చేయాలి. పురోగతి సాధించాలంటే సరైన నిద్ర, పోషకాహారం చాలా ముఖ్యం. అందరికీ 24 గంటల సమయమే ఉంటుంది. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవారే విజయాలు సాధిస్తారు. రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థు లకు మానసిక విశ్లేషకులు, ఉపాధ్యాయులు, వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.పరీక్షకు ముందు రోజు అర్ధరాత్రి వరకు మేల్కొని పుస్తకాలు చదివితే నష్టమే అధికంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షల వేళ మంచి నిద్ర విద్యార్థులకు అవసరం.ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అతిగా తినడం, అస్సలే భోజనం చేయకుండా ఉండకూడదు. శాకాహారం మితంగా తీసుకోవాలి. కనీసం ఎనిమిది గ్లాసుల మంచి నీరు, ఆకుకూరలు, పాలు, తాజా పండ్లు, తీసుకుంటే మంచిది. మసాలా పదార్థాలు తగ్గించాలి.గంటల తరబడి చదివితే మెదడులో ఏమీ నిక్షిప్తం కాదు. చదివేప్పుడు మధ్య మధ్యలో కొంత సమయాన్ని మనసుకు నచ్చిన ఆట ఆడటం, సంగీతం వినడం, బొమ్మలు గీయడం లేదా నడకకు కొద్ది సమయాన్ని వెచ్చిస్తే మనసుకు సాంత్వన చేకూరి చదివింది గుర్తుంటుంది.పరీక్ష రాసి వచ్చిన తర్వాత ఆ పరీక్షలపై చర్చించకపోవడం మేలు. మార్కులు తగ్గొచ్చని స్నేహితులతో చర్చిస్తే బాధ, మానసిక ఒత్తిడి ఎక్కువై ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది.ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం ఉత్తమ ఫలితాలను అందిస్తుంది. ఏ పని అయినా చేయగలననే ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. కాళ్లు, చేతులు లేని వారు ప్రపంచ రికార్డులు సృష్టిస్తున్నారు. అన్ని సదుపాయాలున్నా మనం, ఏడాది పాటు చదివి ఉత్తమ ఫలితాలు సాధించలేమా? అనే ప్రశ్న వేసుకుంటే, ఆత్మవిశ్వాసం పెరిగి ఎక్కువ మార్కులు సాధించవచ్చు."ఉదయాన్నే లేచి గట్టిగా చదివితే విషయం బాగా గుర్తుంటుంది. విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి ముఖ్యమైన విషయాలను చర్చించుకోవడం వల్ల టాపిక్స్ గుర్తిండిపోతాయి. బాగా చదివేవారికి సబ్జెక్టు పెరగడంతో పాటు వెనకబడిన వారికి నేర్చుకునే అవకాశముంటుంది.



**క్రికెట్‌లో ఎంత ఒత్తిడి ఉన్నా బ్యాటర్ బాల్‌పై మాత్రమే దృష్టి పెట్టి సిక్సర్, ఫోర్ ఎలా కొడతాడో విద్యార్థులు కూడా అలాగే ఒత్తిడిని అధిగమించి చదువుపై దృష్టిసారించాలి. దినచర్య, అభ్యసన కోసం ప్రణాళిక రూపొందించుకుని చిత్తశుద్ధి, ఏకాగ్రతతో సాధన చేయాలి.**

వాస్తవం

## టెన్షన్ తగ్గించుకునే టాప్ 5 గోల్డెన్ టిప్స్

టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులూ... తీవ్ర ఒత్తిడి, ఆందోళనతో సరిగ్గా చదవలేకపోతున్నారా..? అయితే ఈ సింపుల్ టిప్స్ పాటించి టెన్షన్ తగ్గించుకొండి.
ప్రస్తుతం పరీక్షల సమయం కొనసాగుతోంది... విద్యార్థులంతా చదువుల్లో మునిగిపోయారు. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఆ తర్వాత పదోతరగతి పరీక్షలుంటాయి. ఇతర తరగతుల విద్యార్థులు కూడా ఫైనల్ ఎగ్జామ్స్‌కు సిద్ధమవుతున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రతి విద్యార్థి పరీక్ష రాయాల్సిందే.అయితే ఈ పరీక్షల వేళ విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు.. బాగా చదువుకున్నా పరీక్షలు ఎలా రాస్తామో అన్న ఆందోళన ఉంటుంది. పరీక్షలో మనం చదువుకున్న టాపిక్స్ వస్తాయా..? ఎగ్జామ్స్ ఎలా రాస్తామో... అసలు పాస్ అవుతామా లేదా..? పేరెంట్స్ ఆశలను నెరవేర్చగలమా...? ఇలా అనేక అనుమానాలతో టెన్షన్ పడుతుంటారు. ఈ ఆందోళన, ఒత్తిడితో విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెట్టలేరు... తెలిసిన విషయాలు కూడా మర్చిపోతారు. అందుకే ఒత్తిడి లేకుండా ఎగ్జామ్ సెంటర్ కు వెళ్లడం చాలా ముఖ్యం... ఇలాగైతే విద్యార్థులు పరీక్షల్లో సగం పాస్ అయినట్లే. కాబట్టి ప్రస్తుత ప్రిపరేషన్ సమయంలో విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించుకునేందుకు సివిల్ సర్వీసెస్ కోచింగ్ నిపుణులు, ప్రముఖ మెంటార్ బాలలత సూచించే చిట్కాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

### 1. మనసు, మెదడును ఇలా కంట్రోల్ చేయండి

పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు తమ మనసును, మెదడును సమన్వయం చేసుకోవాలి. మనం చదువుకున్న ప్రతి టాపిక్ ఎగ్జామ్ లో వస్తుందని భావించాలి... అప్పుడే దానిపై పూర్తి ఏకాగ్రత పెట్టగలం. ఇలా చదివిన టాపిక్స్ ఎగ్జామ్ లో వస్తాయని నమ్మితే ఒత్తిడి బాగా తగ్గుతుంది... తద్వారా మనసులో ఆందోళన కూడా తగ్గుతుంది. ఇలా మనసు, మెదడును కంట్రోల్ చేసి ప్రశాంతంగా ప్రిపరేషన్ కొనసాగించండి.


### 2. ఎగ్జామ్ హాల్లో హ్యాపీగా ఉన్నట్లు ఊహించుకొండి

మనం ఏదైనా పనిని సక్సెస్ ఫుల్ గా పూర్తిచేస్తే ఎంతో ప్రశాంతంగా ఉంటుంది... ఎగ్జామ్ లో కూడా అంతే. మనం పరీక్ష బాగారాస్తే బయటకు రాగానే మనసు చాలా తేలిగ్గా అనిపిస్తుంది. కాబట్టి విద్యార్థులు ముందుగానే ఎగ్జామ్ హాల్లో అద్భుతంగా పరీక్ష రాసినట్లు ఊహించుకొండి... ప్రతి ప్రశ్నకు సమాధానం తెలిసినట్లు, చక్కగా జవాబు రాసినట్లు విజువలైజ్ చేసుకొండి. ఇది మీ ఒత్తిడిని తగ్గించి మరింత బాగా ప్రిపరేషన్ కొనసాగించేలా చేస్తుంది.

### 3. ఎగ్జామ్‌లో సక్సెస్ అయినట్లు భావించాలి

ఎగ్జామ్ ఎలా రాస్తామో అన్న భయంతో ప్రిపేర్ అవుతుంటే ఒత్తిడికి గురవడం ఖాయం. అలాకాకుండా ఆల్రెడీ పరీక్ష అద్భుతంగా రాశాను... రిజల్ట్ కూడా బాగా వచ్చిందని పాజిటివ్ గా ఊహించుకోవాలి. అప్పుడు మనసు ప్రశాంతంగా మారుతుంది... దీంతో మెదడుపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. ఊహల్లోని సక్సెస్‌ను నిజం చేయాలనే పట్టుదలతో చదవండి.

**కేవలం చదువు, పరీక్షలే జీవితం కాదనే నిజం తెలుసుకోవాలి. జీవితంలో ఎగ్జామ్స్ కేవలం ఓ చిన్న పార్ట్ మాత్రమే... దీనికోసం ఇంతలా ఆందోళన చెందడం ఎందుకు..? అని మీకు మీరు ప్రశ్నించుకుంటే చాలు.**



**కాన్ఫిడెన్స్ చాలా ముఖ్యం. పాజిటివ్‌గా ఉండండి. ఇతరులతో పోల్చుకోకుండా మీ ప్రోగ్రెస్ మీద దృష్టి పెట్టండి. కష్టపడితే గోల్స్ రీచ్ అవుతారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, స్మార్ట్ స్టడీ టెక్నిక్స్ మీద మీ సక్సెస్ ఆధారపడి ఉంటుంది.**

### 4. కౌన్సెలింగ్ తీసుకొండి...

చదువు ఒత్తిడి, పరీక్షల ఆందోళన నుండి బయటపడేందుకు ప్రిపరేషన్ సమయంలో స్నేహితులు, పేరెంట్స్ తో కొంత సమయం గడపండి. మీ ఒత్తిడి గురించి టీచర్లతో చర్చించండి... దీంతో వాళ్లు మీకు అండగా నిలిచి ధైర్యం చెబుతారు. ఇలా పేరెంట్స్, ఫ్రెండ్స్, టీచర్ల భరోసా, కౌన్సెలింగ్ ఒత్తిడిని బాగా తగ్గిస్తాయి.

### 5. ఈ ఎగ్జామ్సే జీవితం కాదు

కేవలం చదువు, పరీక్షలే జీవితం కాదనే నిజం తెలుసుకోవాలి. జీవితంలో ఎగ్జామ్స్ కేవలం ఓ చిన్న పార్ట్ మాత్రమే... దీనికోసం ఇంతలా ఆందోళన చెందడం ఎందుకు..? అని మీకు మీరు ప్రశ్నించుకుంటే చాలు. ఎంతటి ఎగ్జామ్ టెన్షన్ అయినా మటుమాయం అవుతుంది.

## ఆత్మవిశ్వాసమే ఆయుధం

ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం ఉత్తమ ఫలితాలను అందిస్తుంది. ఏ పని అయినా చేయగలననే ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. కాళ్లు, చేతులు లేని వారు ప్రపంచ రికార్డులు సృష్టిస్తున్నారు.అన్ని సదుపాయాలున్నా మనం, ఏడాది పాటు చదివి ఉత్తమ ఫలితాలు సాధించలేమా? అనే ప్రశ్న వేసుకుంటే, ఆత్మవిశ్వాసం పెరిగి ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

## మంచిమార్కుల కోసం ప్రతి విద్యార్థికి ఉపయోగపడే చిట్కాలు

### 1. టైమ్ టేబుల్

చదువులో టైమ్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యం. రోజూ చదువుకోడానికి ఒక టైమ్ టేబుల్ పెట్టుకుని, ప్రతి సబ్జెక్టుకి సరిపడా సమయం కేటాయించండి. పెద్ద సబ్జెక్టులని చిన్న చిన్న భాగాలుగా విభజించుకుంటే చదువుకోవడం ఈజీ అవుతుంది. చివరి నిమిషం వరకు వాయిదా వేయకుండా ముందుగానే ప్రిపేర్ అవ్వండి.

### 2. యాక్టివ్ లెర్నింగ్ టెక్నిక్స్ ఉపయోగించండి

కేవలం చదవడమే కాదు.. నేర్చుకున్నది అర్థం చేసుకోవడానికి యాక్టివ్ లెర్నింగ్ టెక్నిక్స్ ఉపయోగించండి. పాఠాలని మీ సొంత మాటల్లో రాసుకోండి. ఫ్లాష్ కార్డ్స్ తయారు చేసుకోండి. లేదా ఫ్రెండ్స్ తో డిస్కస్ చేయండి. ఇలా చేస్తే బాగా గుర్తుంటుంది.

### 3. ప్రశాంతమైన చోట చదువుకోండి

నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉండే చోట చదువుకుంటే ఏకాగ్రత పెరుగుతుంది. మంచి లైటింగ్, శుభ్రమైన వాతావరణం, కంఫర్టబుల్ కుర్చీ/టేబుల్ ఉంటే ఎక్కువసేపు చదువుకోవచ్చు.

### 4. పోమోడోరో టెక్నిక్ ఉపయోగించండి

ఎక్కువసేపు చదవకుండా, పోమోడోరో టెక్నిక్ ఉపయోగించండి. 25–30 నిమిషాలుచదివి,5 నిమిషాలు బ్రేక్ తీసుకోండి. ఇలా చేస్తే మైండ్ ఫ్రెష్‌గా ఉంటుంది. ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

### 5. నోట్స్ రాసుకోండి

నోట్స్ రాసుకునేటప్పుడు అన్నీ కాపీ కొట్టకుండా.. ముఖ్యమైన పాయింట్స్, డేట్స్, ఫార్ములాలు లేదా డయాగ్రమ్స్ మీ సొంత స్టైల్‌లో రాసుకోండి. డిజిటల్ నోట్స్ యాప్స్ కూడా ఉపయోగించవచ్చు.

### 6. రివిజన్ చేయండి

చదివినవి గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటేషన్ టెక్నిక్ బాగా పనిచేస్తుంది. అంటే కొంత టైం గ్యాప్ తర్వాత చదివినవి మళ్లీ మళ్లీ రివిజన్ చేసుకోవాలి. ఇది లాంగ్ టర్మ్ మెమరీని పెంచుతుంది.

### 7. ఆన్లైన్ రిసోర్సెస్ ఉపయోగించండి

ఇప్పుడు ఇంటర్నెట్ చదువుకోవడానికి చాలా మంచి సాధనం.వీడియోస్, ఎడ్యుకేషన్ యాప్స్, ఆన్లైన్ కోర్సులు కష్టమైన టాపిక్స్‌ని ఈజీగా అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి.

### 8. ప్రీవియస్ పేపర్స్ ప్రాక్టీస్ చేయండి

గతంలో వచ్చిన పేపర్స్ ప్రాక్టీస్ చేస్తే ఎగ్జామ్ ప్యాటర్న్ అర్థమవుతుంది. టైం మేనేజ్మెంట్ స్కిల్స్ కూడా పెరుగుతాయి. దీంతో కాన్ఫిడెన్స్ కూడా పెరుగుతుంది.

### 9. ఆరోగ్యంగా ఉండండి, బ్రేక్స్ తీసుకోండి

చదువులో రాణించడానికి ఆరోగ్యం చాలా ముఖ్యం.మంచి ఆహారం, సరిపడా నిద్ర, రెగ్యులర్ ఎక్సర్సైజ్.. మైండ్‌ని యాక్టివ్‌గా ఉంచుతాయి. ఎక్కువసేపు చదివితే అలసిపోతారు. కాబట్టి బ్రేక్స్ తీసుకోండి.

### 10. మీ మీద నమ్మకం ఉంచండి

కాన్ఫిడెన్స్ చాలా ముఖ్యం. పాజిటివ్‌గా ఉండండి. ఇతరులతో పోల్చుకోకుండా మీ ప్రోగ్రెస్ మీద దృష్టి పెట్టండి. కష్టపడితే గోల్స్ రీచ్ అవుతారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, స్మార్ట్ స్టడీ టెక్నిక్స్ మీద మీ సక్సెస్ ఆధారపడి ఉంటుంది.

## ప్రతి క్షణం కీలకమే

పరీక్షల సమయంలో ప్రతి నిమిషం అతి ముఖ్యమైనది. రోజులో ఉన్న 24 గంటల్లో నిద్ర, ఇతర అవసరాలకు పోను మిగతా సమయాన్ని అనవసర పనులకు వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవడం మంచిది. పరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా ముందు కఠినమైన అంశాలపై దృష్టిసారించాలి. అందులో క్లిష్టమైన టాపిక్‌లను లెక్చరర్ల సాయంతో సందేహనివృత్తి చేసుకోవాలి. పరీక్షలకు చదవడం ఒకెత్తయితే రివిజన్? చేయడం మరోఎత్తు. రివిజన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ పాఠాల్లోనుంచి ఎక్కువ మార్కులు వస్తున్నాయో గుర్తించి వాటిని సాధన చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. గత ప్రశ్నపత్రాలు కూడా సాధన చేయడం మంచిదని చెబుతున్నారు.

## సోషల్ మీడియాకు దూరంగా

ఇటీవల కాలంలో ఎక్కువ మంది యువత సోషల్ మీడియాలోనే గడుపుతున్నారు. చదువులను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీని ప్రభావం మార్కులపై పడుతోంది. పుస్తకం పట్టి చదువు ఆరంభించడం అరగంట కాకముందే సెల్‌ఫోన్‌వైపు దృష్టి మరలుతోంది. దీనివల్ల పుస్తకాలను పక్కనపెట్టి సెల్‌ఫోన్‌లలో విలువైన కాలాన్ని గడుపుతున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఇది ప్రతిబంధకంగా మారుతోంది.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**సీఎం కప్ యోగాసన పోటీల్లో బోయినపల్లి చిన్నారుల ప్రతిభ**




**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** యోగ సాధన శారీరక–మానసిక ఆరోగ్యానికే కాకుండా ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తోందని మరోసారి నిరూపించారు బోయినపల్లి చిన్నారులు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ యోగాసన పోటీల్లో బోయినపల్లికి చెందిన సోదరులు అమనగంటి రిత్విక్ (8వ తరగతి), అమనగంటి శ్రీవాణిజ్ (7వ తరగతి) ప్రతిభ కనబరిచి బంగారు, కాంస్య పతకాలు సాధించారు. రాష్ట్రం నలు మూలల నుంచి పాల్గొన్న పోటీలో ఈ ఇద్దరు విద్యార్థులు క్రమశిక్షణ, సాధన, సమతుల్యతతో కూడిన యోగాసన ప్రదర్శనలతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. సరూర్‌నగర్‌లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో పతకాలు అందుకుని గురువు శ్రీనివాస్‌తో కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ యోగాకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న గుర్తింపు తమలాంటి యువ క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తోందన్నారు. నిత్య సాధన, గురువు మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. యోగ వల్ల శారీరక దృఢత్వం, ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం పెరిగాయని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వారి గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ, యోగ కేవలం పోటీ క్రీడ మాత్రమే కాదు, సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే యోగ సాధన ప్రారంభిస్తే పిల్లల్లో క్రమశిక్షణ, మానసిక స్థిరత్వం, సానుకూల దృక్పథం పెరుగుతాయని తెలిపారు. మరింత మంది విద్యార్థులు యోగ వైపు ఆకర్షితులవాలని ఆయన ఆకాంక్షించారు. బోయినపల్లి చిన్నారుల ఈ విజయం ప్రాంతానికి గర్వకారణంగా నిలవడమే కాకుండా, యోగ సాధనతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మరోసారి చాటిచెప్పింది.



## గడ్డి మందు సేవించి యువకుడు మృతి

**కాటారం:** కాటారం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన అదువాల చరణ్ (21) అనే యువకుడు గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ నెల 21న గ్రామ శివారులో గడ్డి మందు సేవించిన అనంతరం ఇంటికి చేరుకున్న చరణ్ అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్థానికంగా ప్రథమ చికిత్స అందించి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం (23వ తేదీ) తెల్లవారు జామున మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కాటారం మండలానికి చెందిన ఓ యువతితో గత రెండేళ్లుగా పరిచయం ఉండి ఇద్దరూ ప్రేమించుకున్నట్లు చరణ్ చికిత్స సమయంలో వెల్లడించాడు. ఈ నెల 20న గారెపల్లిలో కలిసిన సమయంలో సదరు యువతి తాను కొద్ది రోజుల్లో లండన్‌కు వెళ్తున్నానని, తనను మర్చిపోవాలని, ఇకపై కాల్స్, మెసేజెస్ చేయవద్దని చెప్పినట్లు తెలిపాడు. తాను లేకపోతే జీవించలేనని చెప్పగా, "చస్తే చావు" అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయిందని పేర్కొన్నాడు. దీంతో మనోవేదనకు గురైన చరణ్ జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు సేవించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై మృతుడి తండ్రి సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కాటారం ఎస్సై ఏ. శ్రీనివాస్ తెలిపారు.

## పేద కుటుంబాలకు అండగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం



**దౌల్తాబాద్:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ నర్సింలు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పథకాలను సద్వినియోగం చేసుకొని పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పిట్ల కనకరాజు, గ్రామ అధ్యక్షుడు పంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే మందుల సామెల్**



**మోత్కూర్:** మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం మండలంలోని దాచారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించే మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దాచారం గ్రామంలో మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మొదటి విడుత 21 ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని రెండో విడతలో మరో 15 ఇండ్లు దాచారం గ్రామానికి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రధాని సమస్య అయినటువంటి 273 సర్వేనంబర్ భూములకు సంబంధించి రైతులకు పట్టాదారు పాస్ బుక్కులు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా తాహసిల్దార్ జ్యోతిని ఇట్టి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పొడిచేడు నుండి దాచారం వరకు త్వరలో బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్నే జ్యోతి వీరేశం, ఉప సర్పంచ్ భీమనబోయిన ఆయిలయ్య ఎపిడి జంగా రెడ్డి, తాహాసిల్దార్ జ్యోతి, పంచాయితీ కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. ఈ ఏడాది పరీక్ష కేంద్రాల్లోకి నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది. నిర్ణీత సమయం ఉదయం 9.00 గంటల తరువాత ఐదు నిముషాల లోపు చేరుకోవాలి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, సహస్ర జూనియర్ కాలేజీ సిరిసిల్ల, సాయిశ్రీ జూనియర్ కాలేజీ సిరిసిల్ల, టీజీఎస్ డబ్ల్యూ ఆర్జేసీ బద్దెనపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రుద్రంగి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. మూడు సెట్ల ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్లకు చేరవేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 8333916289 అందుబాటులో ఉంటుంది. ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. హాల్ టికెట్లు వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు.

